# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**తల్లిదండ్రుల కలలను సాకారం చేయండి..**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**

**కఠినశిక్షలు అమలుచేస్తాం... సీఐ జితేందర్ రెడ్డి**



**అశ్వారావుపేట, జూన్ 26, ప్రజాజ్యోతి:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులు తమపై కన్నా కళలను సహకారం చేసేందుకు కృషి చేయాలని అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గంజాయి మత్తుపదార్థాల నివారణ రవాణా నిషేధం అవగాహన కార్యక్రమంలో

2లో ▶




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 27 | జూన్ | 2024 | పేజీలు : 6




# డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం

2 లో




**మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడంలో పోలీసు శాఖ కృషి ప్రశంసనీయం: కలెక్టర్ జితేష్.వి పాటిల్**

**గంజాయి రవాణాను అరికట్టడంలో రాష్ట్రంలో మన జిల్లాదే కీలక పాత్ర : ఎస్పీ రోహిత్ రాజు, ఐపిఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంచి బిర్యానీ బుధవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు పట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అధికారులు మరియు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు భారీ ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ర్యాలీలో పాల్గొన్న అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.

## గాలి వీచింనా. వర్షం కురిసినా

# కరెంటు గోవిందా!

**మండలంలో విద్యుత్ సరఫరాకు తరుచూ అంతరాయం..**

**శాశ్వత పరిష్కారం చూపని విద్యుత్ శాఖ..**

**మండలంలో వేధిస్తున్న లోవోల్టేజ్ సమస్య..**





**బూర్గంపహాడ్, జూన్ 26, ప్రజాజ్యోతి:** గాలొస్తే గల గల వానొస్తే వల వల. అనే నానుడి బూర్గంపాడు మండల ట్రాన్స్ కో అధికారుల పనితీరుకు అతికినట్టుగా సరిపోతుందని మండల ప్రజలు అంటున్నారు. గాలివీచినా. వర్షం కురిసిన బూర్గంపాడు మండలంలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ సరఫరా గంటల తరబడి నిలిచిపోవడం సారపాక ప్రత్యేకతగా చెప్పుకోవచ్చని ఎద్దేవా చేస్తున్నారు. ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి గంట, రెండు గంటలు కాదు. ఏకంగా ఒక రోజంతా గడిచినా కరెంట్ రానీ పరిస్థితి ప్రతినెలలో ఈ ప్రాంత వాసులకు ఎదురవడం అలవాటే. సరిపడా సిబ్బంది లేకపోవడం తో నాణ్యమైన కరెంటు అందక సారపాక గ్రామ వాసులు తిప్పలు పడుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే గాలి, వర్షంవస్తుందంటే గ్రామ ప్రజలు భయపడుతున్నారు. మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ అంటూ ప్రతినిత్యం విద్యుత్ లైన్లను మరమ్మతుల పేరుతో కరెంటు నిలుదల చేస్తున్నప్పటికీ, విద్యుద్ సమస్యలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గాలి వీచిందా. అంటున్నార వర్షం కురిసిందా ఇక విద్యుత్ సరఫరాకు అంతరాయమే ఏ సమయంలో విద్యుత్ పునరుద్ధరణ అవుతుందో తెలియని పరిస్థితి. బూర్గంపాడు మండల వ్యాప్తంగా మరే ప్రాంతంలో లేని విధంగా ఒక సారపాకలో మాత్రమే ముందుచూపు లేని విద్యుత్ శాఖ అధికారుల విధానాలతో తరచూ విద్యుత్ సరఫరా అంతరాయం తలెత్తుతుందని స్థానికులు మండిపడు తున్నారు. ప్రతిరోజు మెయింటెనెన్స్ ల పేరుతో గంటలు తరబడి కరెంటు సరఫరాను నిలిపివేస్తూ మరమ్మత్తులు చేస్తున్నప్పటికీ చిన్నపాటి వర్షానికి చిన్నపాటి గాలికే గంటలకు తరబడి కరెంటు అంతరాయం ఏర్పడడంతో కష్టపడి పని చేస్తున్న పలువురు విద్యుత్ సిబ్బందిని సైతం విమర్శించే స్థాయికి చేరుకుంటుంది. వర్షాకాలప్రారంభసమయంలోనే పరిస్థితి ఇలా ఉంటే మున్ముందు ఇంకెలా ఉంటుందో అని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పారిశ్రామిక ప్రాంతంగా పేరు గడించిన సారపాకలో నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని లేని పక్షంలో ఆందోళన సైతం నిర్వహించేందుకు వెనకాడబోమని గ్రామ ప్రజలు అంటున్నారు.

# కార్మికుల మూడు సంవత్సరాల పిఎఫ్ పాస్ బుక్ వివరాలు అందజేయాలి..

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పీఎఫ్ కి వినతిపత్రం అందజేత..



**మణుగూరు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు, కొత్తగూడెం ఇల్లెందు సత్తుపల్లి వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సీఎం పిఎఫ్ పాస్ బుక్కులలో జమ కు సంబంధించి వివరాలు 2024 మార్చి 31 వరకు మూడు సంవత్సరాల వార్షిక వివరాల పాస్ బుక్కుల అందజేయాలని కోరుతూ బుధవారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడెం సీఎం పిఎఫ్ కార్యాలయంలో పిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం కనకమ్మ కి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి ఎం పి ఎఫ్ బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి) వార్షిక జమ వివరాల తో కూడిన పాస్ బుక్ లు అందజేయలేదని వెంటనే అందచేయాలని సింగరేణి పర్మినెంట్ కార్మికులతో పాటు వర్కర్లకు కూడా ఆన్లైన్ అందుబాటులో ఉంచాలని కోరారు. చనిపోయిన లేదా అనారోగ్య కారణాలతో ఇతర కారణాలతో పని మానివేసిన కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ రిటర్న్ (వాపస్) వెంటనే ఇవ్వాలి, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, సిల్ట్ మరియు నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు ఇతరులకు కూడా సీఎం పిఎఫ్ స్కీం అమలు చేయాలి, పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొమ్మనలేక పొగ పెడుతున్న యాజమాన్యం

**బేస్ వర్క్ షాప్ క్యాంటీన్లోకి చేరిన డంపియార్డ్ ..**
**బురద మట్టి సందర్శించిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ..**
**నివారణ చర్యలు చేపట్టాలి వై రాంగోపాల్ డిమాండ్ ...**



**మణుగూరు రూరల్, జూన్ 26, ప్రజాజ్యోతి:**

పొమ్మన లేక పొగ పెడుతున్నట్లుగా పీకే ఓసి యాజమాన్యం వ్యవహారం ఉన్నదని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) మణుగూరు ఏరియా ప్రధాన కార్యదర్శి సిల్వేరు గట్టయ్య యాదవ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ యాదవ్ లు అన్నారు. గత రెండు రోజులుగా మణుగూరులో కురుస్తున్న భారీ వర్షాలకు ఓసి -2 ఒన్ డంప్ యార్డు కు కి చెందిన బురద మట్టి పీకే ఓసి బేస్ వర్క్ షాప్ క్యాంటీన్ లోకి పెద్ద ఎత్తున చేరటంతో సమాచారం తెలుసుకున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు బుధవారం ఉదయం క్యాంటీన్ సందర్శించారు. కార్మికులతో కొద్దిసేపు మాట్లాడారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీకే ఓసి అధికారుల ప్రణాళిక లోపం ఫలితంగానే క్యాంటీన్ లోకి బురద మట్టి పెద్ద ఎత్తున చేరుకుందని వారు ఆరోపించారు. యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తి పై ఉన్న దృష్టి కార్మికుల సంక్షేమంపై లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు ఉంటాయన్న వాతావరణ నిపుణుల ముందస్తు సూచనల నేపథ్యంలో ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి డంప్యార్డ్ ల నుండి వరదనీరు మళ్లింపు నకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, సత్వరమే క్యాంటీన్లో బురద శుభ్రం చేయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రవికుమార్, పెద్ద నాగయ్య ఇరు కార్మిక సంఘాల పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం...



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా గల మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేధిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఈ ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయడం జరిగిందని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టడం జరిగిందని అన్నారు. గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. ఎంతోమంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మండుటెండను కూడా లెక్కచేయకుండా ఈ ర్యాలీలో పాల్గొని గంజాయి రహిత సమాజం కొరకు కదిలి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ...**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో కీలకమని తెలియజేసారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యువతియువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే జారే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని మాదకద్రవ్యాల అలవాటు వలన ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసికంగా కృంగిపోతారన్నారు. ఆరోగ్యం క్షీణించి క్యాన్సర్ వంటి నివారణ లేని ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడతారని, మత్తులో నేరాలకు కూడా పాల్పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయుల సలహాలు సూచనలు పాటిస్తూ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. ఉన్నత ఉన్నత చదువులు చదివి తాము పుట్టిన ఊరితో పాటు దేశానికి మంచిపేరు, గౌరవం తీసుకురావాలని సూచించారు.

**కఠినశిక్షలు అమలు చేస్తాం.. సిఐ జితేందర్ రెడ్డి**

మాదిగ ద్రవ్యాలు మత్తు పదార్థాలు గంజాయి వినియోగించిన రవాణా చేసిన కఠినంగా వ్యవహరించమని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని సీఐ జితేందర్ రెడ్డి అన్నారు. ర్యాలీ అనంతరం యువత విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి జి నాబ్ అనే కొత్త విభాగం తీసుకొచ్చిందని ఇందులో కట్టిన శిక్షలు అమలు జరుగుతాయన్నారు. ప్రజలకు మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీస్ శాఖకు తెలియజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ కు సహకారం మానుకోవాలి

**యాజమాన్య వైఖరిని గుర్తింపు సంఘంగా ఖండిస్తున్నాం..**

**ఎఐటి యుసీ బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్**



**మణుగూరు రూరల్, జూన్ 26, ప్రజాజ్యోతి:**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని అధికారులు పరోక్షంగా ప్రైవేటీకరణకు అందిస్తున్న సహకారం మానుకోవాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. బుధవారం పీవీకాలనీలోని కెఎల్ మహేంద్ర భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆపరేటర్లు లేరని ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని సింగరేణి ఉన్నతాధికారులకు తప్పుడు సాంకేతాలిస్తూ పరోక్షంగా ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయిస్తున్నారని ఈ విధానం సరైంది కాదన్నారు. దీనిని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. సపోర్టింగ్ ఎక్విప్మెంట్, డోజర్స్, గ్రేడర్స్ సర్వే ఆఫ్ ఆయి ఉన్నప్పటికీ ఆన్రోల్ చూపిస్తున్నది ఎందుకని ప్రశ్నించారు. వాటి స్థానంలో కొత్త మిషన్లు తీసుకురావాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా అడుగులు వేయకుండా ఉత్పత్తి రావడంలేదు. ఆపరేటర్ల కొరత ఉందని తప్పుదోవ పట్టించడం సరైంది కాదని చెబుతున్నారని అది కేవలం కల్పితమేనన్నారు. 11క్యూబిక్ మీటర్లు షవల్స్ నరిగా పనిచేయడం లేదు. భగీరథ షవల్ మాత్రమే నాణ్యమైన పని చేస్తోందన్నారు. 15 క్యూబిక్ మీటర్ల కేపాసిటీ వి రెండు ఉండగా, ఒక షావల్ లోడ్ తీసుకోవడానికి మొరాయిస్తోంది అలాంటి వాటిపై దృష్టి సారించి సరైన మిషన్లు, డంపర్లు, రోడ్లు అందించాల్సింది పోయి. మణుగూరుకు ఎవరూ ఆపరేటర్లు రావట్లేదని, మిషనరీ సరిగా నడవడం లేదని, ఉత్పత్తి తక్కువ వస్తోందని కల్పితాలు సృష్టిస్తూ సాకుగా చూపి పరోక్షంగా కొందరు స్థానిక అధికారులు ప్రైవేటీకరణకు ఉసిగొల్పుతున్నారన్నారు. ప్రతీ సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తున్నామని ఉన్నతాధికారులకు, ప్రజలకు, కార్మికులకు తప్పుడు సంకేతాలిస్తున్నారన్నారు. హాల్ రోడ్ల వైశాల్యంతో పాటు వర్క్ ప్లేస్ ఫేసింగ్, సర్వే ఆఫ్ అయిపోయిన మిషన్లతో పని చేపించడం నిలిపివేయాలి. డోజర్లు, గ్రేడర్లు లేక అనుకున్న స్థాయిలో ఉత్పత్తి కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాల్ రోడ్లు బాగాలేక మంచి స్థితిలో ఉన్న డంపర్లు రిపేర్లతో పాటు కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. హాల్ రోడ్లు, వర్క్ ప్లేస్, ఫేసింగ్ వైశాల్యం మంచిగా చేస్తే ఒక్కోడంపర్ కు ఒక ట్రిప్పు పెరిగినా దాదాపు రోజుకు 4వేల పైచిలుకు ఓవర్ బర్డెన్ తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు వాస్తవ పరిస్థితిని వివరించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తమ వైఖరిని మార్చుకొని కార్మికులను, పై అధికారులకు తప్పుడు నివేదికలు అందించరాదని లేని ఎడల తీవ్ర ప్రతిఘటన తప్పదని సింగరేణి కాలరి స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి. రాంనసయ్య. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ జాయింట్ సెక్రెటరీ జి పుల్లారావు. ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జి గంగాధర్ రావు, ఎస్కే సుభాని పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మున్సిపల్ చైర్మన్





**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 5, 3, 13, 14వ వార్డు పరిధిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వంరావు విస్తృతంగా పర్యటించి ఆయా వార్డులలో నీటి సమస్యలను స్వయంగా పరిశీలించారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షా కాలంలో ఏ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. గత కొన్ని రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి డి బ్లాక్ ద్వారా సింగరేణి నీరుతోనే అక్కడ ప్రజలు నివసించే వారని, ఇప్పుడు సింగరేణి వాళ్లు నీళ్లు ఇవ్వక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మున్సిపాలిటీ వారే వారికి నీళ్లు అందించేందుకు చర్యలు చేపట్టి నీళ్లు వచ్చేలాగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇక్కడి ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేరేందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరావు, కడకంచి పద్మ, మాజీ కౌన్సిలర్ ఎలవందల వాసు, నయీమ్, వెంకన్న, చిన్ని సింగ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నారు... అభివృద్ధి చేయండి..

**- ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేయాలి..**
**- రాజకీయాల్లో ఉన్నంతకాలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే ఉంటా..**
**- నియోజకవర్గ అభివృద్ధికి రూ.800 కోట్లు తీసుకొచ్చా..**
**మెచ్చా నాగేశ్వరావు**



**అశ్వారావుపేట, జూన్ 26, ప్రజాజ్యోతి:**

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజల అభివృద్ధి సంక్షేమానికే పనిచేయాలని గత ప్రభుత్వంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అశ్వారావు పేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని సాయి సుధా రెసిడెన్సి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను శాసనసభ్యునిగా పనిచేసిన సమయంలో కరోనా కష్టకాలం వెంటాడిన 2 సంవత్సరాల పాటు అనేక ఇబ్బందులు పడ్డ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రూ. 800 కోట్లను తీసుకొచ్చానన్నారు. అప్పుడు ప్రారంభించిన పనులు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని అడ్డుకోకుండా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఏదైనా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని, అందుకు అనుగుణంగా అధికారులు, అధికారపార్టీ నేతలు కృషి చేయాలన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ఓడిపోయిన నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే ఉంటానని మరలా రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. నియోజకవర్గం కేంద్రాన్ని మున్సిపాలిటీ చేసేందుకు వినాయకపురం, పట్వారిగూడెం మండలాలుగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పెట్టమని అధికారంలోకి వస్తే తప్పనిసరిగా చేసేవాళ్ళమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామ మూర్తి, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, జూపల్లి రమణారావు, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కల్కి సినిమా టికెట్స్ దోపిడీ అరికట్టాలి

**- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్వహణ..**
**- అద్వాన్నంగా సినిమా థియేటర్స్ అధికారులు చర్యలు తీసుకోవాలి**
**- లిఎస్ కె అజీమ్, ప్రధాన కార్యదర్శి, టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం**



**భద్రాచలం టౌన్, జూన్ 26, ప్రజాజ్యోతి:**

అని భద్రాచలంలో ఈ నెల 27న రిలీజ్ అవ్వబోతున్న కల్కి సినిమాకు ఎప్పుడు లేని విధంగా హైదరాబాదులో ఐమాక్స్ థియేటర్లో రేటు కన్నా ఎక్కువగా రూ. 375లు ఒక షోకు తీసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా థియేటర్ యజమానులు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచారు. సామాన్య మానవుడు అభిమాన హీరో సినిమా చూడాలంటే రూ. 375లు అంటే అసలు చాలామందికి సాధ్య పడదు తెలంగాణ గవర్నమెంట్ విడుదల చేసిన జీవోలో 75 రూపాయలు పెంచమని ఉంది కానీ నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం థియేటర్ యజమానులు 375 రూపాయలు పెంచడం జరిగింది అదే కాకుండా ఆన్లైన్లో పెడుతున్నారు. దీంతో అదనంగా రూ. 30లు చెల్లించాల్సి వస్తోంది. థియేటర్లు చూస్తే అంతంత మాత్రమే. పేరుకు మాత్రమే ఏసిగా, ఏసీ హాళ్లు. కనీసం గాలి కూడా రాని పరిస్థితి. ఘోరమైన సీట్లు ఏర్పాటు. సీట్ మీద కూర్చుంటే చేతులకు, కాళ్ళకి దెబ్బలు తలిగే పరిస్థితి. టాయిలెట్లు అద్వాన్నంగా ఉన్నాయి. భద్రాచలంలో ఆన్లైన్లో టికెట్స్ విక్రయం వ్యవస్థను తీసేయాలి. టికెట్లు బుకింగ్ లోనే అమ్మాలి. ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ రేట్లకు టికెట్లు అమ్మాలి. అధికారులు భద్రాచలం సినిమా హాల్స్ ను తనికీ చేయాలి. తగు విచారణ చేపట్టాలి. అభిమానులకు జరుగుతున్న అన్యాయంను అరికట్టాలి.

# గణపతిరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**దుమ్ముగూడెం, జూన్ 26, ప్రజాజ్యోతి:**

దుమ్ముగూడెం మండలంలో చట్ల రవి తండ్రి చట్ల గణపతిరావు అనారోగ్యంతో మరణించగా వారికి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన భద్రాచలం మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకటే, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభ్యులను కలిసిన బట్టా విజయ్ గాంధీ



**బూర్గంపహాడ్, జూన్ 26, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకారం సందర్భంగా ఢిల్లీ వేదికగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, పెద్దలు రామసహాయం రఘురామ రెడ్డి మానుకోట పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ చొరవతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతోసత్కరించి శుభాభినందనలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, బట్టా విజయ్ గాంధీ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బయ్యారం సొసైటీ సభ్యులు సీతా రామరెడ్డి టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెల్లం నరేష్ నియోజకవర్గ సీనియర్ నాయకులు భజన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై అవగాహన



**టేకులపల్లి, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మండలంలోని కోయగూడెం ఆశ్రమ హై స్కూల్ లో బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహనతో పాటు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి వచ్చే ఈ రక్త సంబంధిత వ్యాధి తీవ్రమైన రక్తహీనతకు దారితీసి తరచుగా రక్తం ఎక్కించరావాల్సి వస్తుందని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారిలో రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉండి రక్తనాళాలలో రక్తం శరీరంలోని ప్రతి కణానికి చేరడంలో తీవ్రమైన సమస్యలు ఏర్పడి కీళ్లలో నొప్పులు, పాదాల వాపు, కామెర్లు, దృష్టిలోపం, గుండెపోటు, కిడ్నీ, ఎదుగుదల లోపం రకరకాల వ్యాధుల బారిన పడటం తక్కువ కాలం జీవించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరీక్ష చేయించుకొని సూచించారు. మన సమాజం నుండి ఈ వ్యాధి నిర్మూలనకు సహకరించి ప్రభుత్వం ఇచ్చే సికెల్ సెల్ ఐడి కార్డు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సులానగర్ వైద్యశాల వైద్యుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్ వార్డెన్ సైదులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది రమా, కుమారి, వెంకటరమణ, సునీత, జ్యోతి, శారద పాల్గొన్నారు.

# చింత స్వరాజ్‌రావుకి నివాళులర్పించిన లేళ్ల వెంకట రెడ్డి



**జూలూరుపాడు, జూన్ 26, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండల సిపిఐ సీనియర్ నాయకులు చింత స్వరాజ్ రావు అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకొని స్వరాజ్ రావు భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దు కూరి మధుసూదన్ రావు సాయిల కృష్ణయ్య. యల్లంకి చిన్న నాగేశ్వరావు, ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు మండల నాయకులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు. కోట కుమార్ బాబు గోలి సిల్వరాజు. మంద సురేష్, మాడుగుల నాగరాజ్. పోతురాజు నరసింహారావు. నారా పోగు నరసింహారావు. మందా దేవేందర్. మందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మాదక ద్రవ్యాల నిర్మూలన, రవాణాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గోవింద్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వల్ల యువత వాటికి బానిసలుగా మరి బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల అమ్మకాలు, రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులను సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సందీప్, వివిధ శాఖల సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు గనులను సింగరేణికే ఇవ్వాలి




**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

సింగరేణిలో గనుల వేలం వద్దని, బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విఠల్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్రంతో కొట్లాడైనా సరే బొగ్గు గనులను సింగరేణికే అప్పజెప్పే విధంగా చూడాలని కోరారు. సింగరేణిలో 42 వేల మంది పర్మినెంట్ కార్మికులు, సుమారుగా 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 40 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇప్పటికే 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాదించడం జరిగిందని గుర్తు చేశారు. మైనింగ్ నందు 134 సంవత్సరాల సుధీర్ఘ అనుభవం కలిగిన సింగరేణిని కాదని ప్రైవేటు వారికి ఇవ్వడం దుర్మార్గమని అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో సింగరేణి గనులు ప్రైవేటీకరణ చేయమని హామీ ఇచ్చారని, వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బ్లాకులు సింగరేణికే కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ, ఎఐటియుసి పోరాటాలు నిర్వహించనున్నారన్నారు. అనంతరం ఐటీసీ సారపాక ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన ఎఐటియుసి జిల్లా మహాసభల్లో ఇల్లందుకు చెందిన కె. సారయ్య, దేవరకొండ శంకర్, యండి. నజీర్ అహ్మద్, బందం నాగయ్య, దాసరి రాజారామ్ లను కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు జంగంపల్లి మోజేస్, బొల్లి కొమరయ్య, సూర్య ప్రకాష్, ఈర్ల రవి పాల్గొన్నారు.

## చెత్త సేకరణ నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

**బూర్గంపహాడ్, జూన్ 26, ప్రజాజ్యోతి :**

మండలం తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయతీ చెత్త సేకరణ నూతన వాహనన్నీ రిబ్బేన్ కట్ చేసి ప్రారంభించిన ఎంపి.డి.వో జమాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో తాళ్లగొమ్మూరు స్పెషల్ ఆఫీసర్ సాలోమీ ,పంచాయతీకార్యదర్శితలగాని. మురళిబెల్లంకొండ. రామారావు, బెల్లంకొండ.ప్రసాద్, చల్లకోటి.పూర్ణచంద్రరావు, ముత్యాల.సాగర్, కేసాగని. శ్రీనివాస్ గౌడ్, పాటి.నారాయణరెడ్డి, సాంబ శివరావు,జమ్మి.సాయిరాం తదితరులు హాజరయ్యారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి






### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్..

**కొత్తగూడెం, జూన్ 26, ప్రజాజ్యోతి**

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినీ, విద్యార్థులు పట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ర్యాలీలో పాల్గొన్న అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ప్రసంగించారు. మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చత్తీస్గడ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా గల మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేధిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు.కేవలం ఈ ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయడం జరిగిందని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టడం జరిగిందని అన్నారు.గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు.ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా,సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. ఎంతోమంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో కీలకమని తెలియజేసారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యువతియువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు,ప్రదర్శనలు,ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి పాల్గొన్నారు.

# విద్యుత్, ఇందనాన్ని పొదుపు చేయాలి

**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి విద్యుత్, ఇందనాన్ని తప్పనిసరిగా పొదుపు (ఎనర్జీ కన్జర్వేషన్) చేయాలని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులు గాలి వెలుతురు మన ఇంటిలోకి వచ్చే విదంగా ఉదయం వేళల్లో ఇంటి కిటికీలు తెరుచి ఉంచాలని, ఎల్ఈడి ట్యూబులు, బల్బులను వాడాలని, ఎర్ర బల్బులు, ఇమ్మెర్సన్ వాటర్ హీటర్లు, మోటర్లు మొదలగు వాటి వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. అవసరం లేని చోట్ల లైట్లు, ఫ్యానులు, టెలివిజన్ మొదలగు వాటిని పూర్తిగా నిలిపివేయాలని, అలంకరణ దీపాలు సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలన్నారు. ఇళ్లలో 4, 5 స్టార్ రేటింగ్ ఉండే గృహోపకరణాలను మాత్రమే ఉపయోగించాలని, తరిగిపోతున్న డీజిల్, పెట్రోల్ వంటి ఇందనాలపై ఆధారపడుట తగ్గించుకొవాలని కోరారు. తద్వారా పర్యావరణ కాలుష్య, గ్లోబల్ వార్మింగ్ తగ్గించుట, అక్రమ విద్యుత్ కనెక్షన్లు నిలిపి వేయుట, విద్యుత్, ఇంధన వనరు లను ఆదా చేయాలని సూచించారు. కాళ్ళకు చెప్పులు వేసుకొని మాత్రమే విద్యుత్ పరికరాలను పట్టుకోవాలని, విద్యుత్ తో పనిచేసే ఇస్త్రీ పెట్టె, ఎయిర్ కూలర్, రిఫ్రిజిరేటర్, మిక్సీ మొదలగు వాటిని మూడు పిన్నులుండే ప్లగ్, సాకెట్లను వాడుతూ ఎర్త్వైర్ సరిగా అమర్చుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో లోపం వచ్చినప్పుడు ఎలక్ట్రీషియన్ మాత్రమే రిపేరు చేయాలని, ఇంటిలో కంపెనీ అమర్చిన వైరింగ్ మార్పులు, చేర్పులు చేయవద్దని కోరారు. విద్యుత్ తో ఆటలాడుట మన ప్రాణానికే ప్రమాదని, సింగరేణి ప్రగతికి ప్రతి ఉద్యోగి తోడ్పడాలని పేర్కొన్నారు.



# విద్యార్థులు ఏకగ్రతతో చదవాలి





**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

విద్యార్థులు ఏకగ్రతతో చదవితే భవిష్యత్ లో ఉన్నత స్థాయిలోకి వెళ్తారని మండల విద్యాశాఖ అధికారి, పాఠశాలలో హెచ్ యం పిల్లి శ్రీనివాస రావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పాసైన విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా విద్య నేర్పిన గురువులను, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల సర్టిఫికేట్స్ భద్రపర్చుకొనుటకు ఫైల్స్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన రాధాకృష్ణ కుమారి, రాధ, అంజయ్య, దూప్ సింగ్ ఆశాకుమారి, సైదులు, వెంకటరెడ్డి, రఘు, శరత్ బాబు, స్వరూపరాణి, సరోజ, రాంబాబు, దేవిలాల్, పద్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

**కరకట్ట ఎత్తు పెంచి, పొడిగించి, పటిష్ట పరచాలి..**

**వరద ముంపు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి..**

**ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలపాలి..**

**నేడు జరగే గోదావరి వరదల సమీక్షా సమావేశంలో మంత్రులు స్పష్టమైన ప్రకటన చేయాలి..**

**మచ్చా వెంకటేశ్వర్లు..**



**భద్రాచలం, జూన్ 26, ప్రజా జ్యోతి**

గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం బృందం కరకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయ్యింది అంటే గోదావరి వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వానికి అధికారులకు పరిపాటే అయినప్పటికీ రేపు కొత్తగూడెం కేంద్రంలో జిల్లా మంత్రులు పర్యటన సందర్భంగా గోదావరి వరదల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రకటన చేయాలని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్ట పొడిగింపు నిధులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడాన్ని అభినందిస్తూనే నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాత కరకట్టను ఎత్తు పెంచి దాన్ని పొడిగించాలని పూర్తిస్థాయిలో రివిట్మెంట్ చేసి కరకట్టను పటిష్ట పరచాలని అన్నారు. ప్రతి సంవత్సరం కరకట్ట స్లూ ఈజ్ లు లీక్ కావడంతో పట్టణంలోకి గోదావరి నీరు రావటం తో కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, మరోపక్క పట్టణంలోని డ్రైనేజీ నీటితో కొన్ని ప్రాంతాలు ముంపు గురవుతున్నాయని ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు స్లో ఇస్ లు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి స్లూ ఈజ్ ల వద్ద భారీ మోటార్లను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వరద ముంపుకు గురవుతున్న కొత్త కాలనీ ముంపు కుటుంబాలకు గత సంవత్సరం ప్రభుత్వం, అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి నేటి వరకు వారికి ఇవ్వలేదని వెంటనే వారికి కేటాయించిన ఇండ్లు వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టంగా అంచనా వేయాలని, కరకట్ట పొడిగించేందుకు ఆంధ్ర భూభాగం సంబంధించిన సమస్య పరిష్కారానికి, ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు జిల్లా మంత్రులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అన్ని అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపు జరిగే గోదావరి వరద సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రులు నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ , సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పాల్గొన్నారు.

## చిన్నారులపై అత్యాచార ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**




**చర్ల, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మొన్న బూర్గంపాడు మండలంలోని సారపాక కు చెందిన చిన్నారినీ , నిన్న చర్ల మండలంలో చింతకుంటలో పొలం కాలవలో అమ్మాయి చని పోయి దెబ్బలతో పడిఉన్న మహిళా ,ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ పిలుపునిచ్చారు. చర్ల మండలం కలివేరు పంచాయతీ లింగాలకాలని గ్రామం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం సబ్ డివిజన్ నాయకురాలు కామ్రేడ్ ఇర్ప సమ్మక్క అధ్యక్షతన నిర్వహించారు. దీనికి సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ మొన్న సారపాకలో చిన్నారి నిన్న చర్ల మండలం అమ్మాయి ఘటన చాలా విచారమైందని ఇలాంటి ఘటన సభ్య సమాజం తలదించుకునేటట్టుగా ఉందని వారు అన్నారు. అన్యం పుణ్యం తెలియని మొన్న బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో చిన్నారిపై నిన్న చర్ల మండలంలో అమ్మాయిపై ఆగాంతకులు అత్యాచారం చేసుంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చట్టాలు, జోక్యం చేసుకొని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని వారన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో భారతదేశం వెలిగిపోతుందని అభివృద్ధి చెందుతుందని ప్రగాల్బాల్ పలుకుతున్న పాలకులు, విష సంస్కృతిని తీసుకువచ్చి యువతని డ్రగ్స్ కి అలవాటు చేస్తూ పెడదోవ పట్టిస్తున్నారని యువత చెడిపోవడానికి ప్రధాన కారణం పాలకులేనని వారన్నారు. విచ్చలవిడిగా మద్యం ఏరులై పారిస్తున్న పాలకులే వీటికి సమాధానం చెప్పాలని వారు అన్నారు ప్రభుత్వ లాభాల కోసం మద్యం డ్రగ్స్, జూదం అనేకం విశ్వసంస్కృతి అలవాట్లను సెల్ ఫోన్లలో బహిరంగంగా పర్మిషన్లు ఇవ్వడం మే వీటికి కారణమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆలోచించాలని ఇలాంటి ఘటన జరగకుండా పునరావృత్తం కాకుండా చూసుకోవాలని వారు అన్నారు. 60 ఏళ్ల ముసలమ్మ నుండి ఆరు నెలల చిన్న పాపల వరకు అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి అంటే కారణం ఎవరో ఒక్కసారి సమీక్షించు కోవాలని ఆయన ఈ ప్రభుత్వ అధికా రులకు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే ఈ చిన్నారి ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి నిజ నిజాలను నిగ్గు తేల్చి దుండగులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను అరికట్టడంపై విద్యార్థినిలకు అవగాహన ఉండాలి

**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టడంపై విద్యార్థినిలకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఇల్లెందు మండల న్యాయ సేవా అధికార సమితి చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్టీ గిరిజనుల ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాలను తెలుసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై విద్యార్థినులకు తెలిసిన వ్యక్తుల ద్వారా, తెలియని వ్యక్తుల ద్వారా ఏమి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థినులు మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులను అందులో ఏమి ఉన్నాయో తెలుసుకోకుండా వాటి బారిన పడకుండా జాగ్రత్త పాడాలని కోరారు. ఈ




కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమా మహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ఇల్లందు ఎస్ఐ సందీప్ కుమార్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ, బోధన, బోధనేతర, కోర్టు, పోలీసు సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహనా సదస్సు





**కొత్తగూడెం, జూన్ 26, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కోర్టుల భవన సముదాయంలో జూలై 1 నుండి అమలు కానున్న క్రిమినల్ మేజర్ చట్టాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు అవగాహన కలిగించారు. కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ సురక్ష సంహిత,, భారతీయ సాక్ష అధినీయం 2023 లపై పాత చట్టాలలో కొత్త చట్టాలలోనున్న తేడాలను సెక్షన్ల వారీగా న్యాయవాదులకు విశదీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు అవగాహన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజులలో అనేకం నిర్వహిస్తామని బార్ అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. ఈ సదస్సుకు పాండురంగ విట్టల్ వందన సమర్పణ చేశారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 1 న కగార్ వ్యతిరేక దినంగా పాటించండి

**భద్రాచలం, జూన్ 26, ప్రజాజ్యోతి:**


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన తేది:27.06.2024
జగన్
అధికార ప్రతినిధి

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జూలై 1వ తేదీన కగార్ వ్యతిరేకత దినంగా పాటించాలని మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ బుధవారం విడుదల చేసిన లేఖలో పిలుపునిచ్చారు. దండకారణ్యంలో రాజ్యాధికారం కోసం, జల్ జమీన్ జంగిల్ కొరకు పోరాడుతున్న విప్లవకారులు, ఆదివాసీల పై కగార్ పేరుతో సైనిక బలగాలతో గత ఆరు నెలలుగా మారణహోమం సృష్టిస్తున్నారని ఆరోపించారు. బీజపూర్ జిల్లా ముదవెండి గ్రామంలో ఆరు నెలల చిన్నారితో ప్రారంభమయిన ఊచకోత నేటికీ కొనసాగుతోందన్నారు. ఆరు నెలల చిన్నారి నుండి మొదలుకుని ఆరు పదుల దాటిన వృద్దులను కూడా వదక కుండా సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. జనవరి నుండి ఇప్పటి వరకు 130 మందికి పైగా హత్యలు చేసారని ఆరోపించారు. పిట్టపడా బిపురుబట్టి, కొర్చిల్, పిడియా,అపటోకా, కాకూర్ లాంటి అవమానీయ చర్యలకు పాల్పడుతూ నరసంహారం సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. హత్యకు గురయిన వారికి డ్రస్సులు తొడిగి ఎన్ కౌంటర్ లుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. విప్లవ ప్రతిఘాతుక కగార్ ను మేదావులు, జర్నలిస్ట్ లు, రచయితలు, ప్రజాస్వామిక వాదులు ఖండిస్తున్నారని అన్నారు. దాడులను వెంటనే నిలిపి వేసి సైనికులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేసారు.

## సీతామహాలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు



**దుమ్ముగూడెం, జూన్ 26, ప్రజా జ్యోతి**

దుమ్ముగూడెం బుధవారం మండలంలోని గౌరారాం మాజిసర్పంచ్ సోడే జ్యోతి భావగారి కుమార్తె సోడే సీతామహాలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా పైదాకులమడుగు వారి స్వ గ్రామంలో జరిగిన దశధిన కర్మలలోపాల్గొని సీతామహాలక్ష్మి చిత్రపటానికి పూలుచల్లి నివాళీలు అర్పించి వారికుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి ,రేసు లక్ష్మీ..మాజీ సర్పంచ్ సోడే జ్యోతి .పార్టీ మండలసోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు. పార్టీ నాయకులు నోముల రామిరెడ్డి తాటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలి

## తాసిల్దార్ కి మెమోరాండం అందజేస్తున్న కంగాల రమణ కుమారి



**భద్రాచలం, జూన్ 26, ప్రజాజ్యోతి:**

మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆధ్వర్యంలో భద్రాచలం తాసిల్దార్ కి అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలని మెమోరాండం అందజేసారు. మెమోరండం అందించిన అనంతరం కంగాల రమణకుమారి మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ ఇసుక నిల్వలు రోజు రోజుకి పెరిగిపోతున్నా యని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు పట్టణంలో వివిధ కాలనీలో అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్లు అధిక స్పీడుతో కాలనీలలో శబ్దాలు చేస్తూ తమ ఇష్టానుసారంగా నడుపుతున్నారని డాక్టర్ల వల్ల అనేక యాక్సిడెంట్లు అవుతున్నాయని ఆమె తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పిసా చట్టం ప్రకారం ఆదివాసులతో గ్రామసభ నిర్వహించి ఆ సభల ద్వారా ఇసుకరీచులను ఏర్పాటు చేయాల్సి ఉండగా అది జరగవు పోవటం వలన ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని చట్టాలను తమ ఆధీనంలోకి తీసుకొని యదేచుగా అగ్రవర్ణ బడా వ్యాపారస్తులు భద్రాచలంలో అక్రమంగా ఇసుకను రవాణా చేసి కాలి స్థలాల్లోడంపింగ్లను ఏర్పాటు చేస్తున్నారని ఇసుకను గుట్టలు గుట్టలుగా పోస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తున్నారని ఆమె మండిపడ్డారు. అడిగిన వారి పైన పరోక్షదారులకు పాల్పడుతున్నారని ఆమె తెలిపారు ఏజెన్సీ చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని ఇసుక ట్రాక్టర్ల యజమానులు సిండికేట్ గా ఏర్పడి ఇసుక మాఫియాను కొనసాగిస్తున్నారని భద్రాచలం తాసిల్దార్ కి విన్నవించారు. తాసిల్దార్ శ్రీనివాస్ స్పందించి అక్రమ నిల్వలను అరికడతానని చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని తాసిల్దార్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు ఈ మెమోరాండం ఇచ్చిన వారిలో మహాజన సమితి మహిళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పలక ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# అదుపుతప్పి పల్టీ కొట్టిన లారీ



**బూర్గంపహాడ్, జూన్ 26, ప్రజాజ్యోతి:**

అదుపుతప్పి లారీ మల్టీ కొట్టిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి... CG 17 KZ 7679 నెంబర్ గల లారీ గోధుమల లోడుతోజగదల్పూర్ నుండి రాజమండ్రి వెళుతుంది. ఈ క్రమంలో సారపాక గ్రామంలోని పాత సారపాక మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న కాలవలో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయాల పాలయ్యారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బూర్గంపాడు పోలీస్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

# అయ్యప్పకాలనీలో ఎమ్మెల్యే తెల్లం పర్యటన

## స్థానిక సమస్యలపై కాలనీవాసుల వినతులు స్వీకరణ





**భద్రాచలం, జూన్ 26, ప్రజాజ్యోతి:**

భద్రాచలం అయ్యప్ప కాలనీలోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కొరకు కాలనీలోని ప్రజలతో కలిసి మాట్లాడుతున్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రాజారావు, మిషన్ భగీరథ లైన్ ఆపరేటర్ శివ. మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, ఎండి నవాబ్, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, చుక్క సుధాకర్, తాళ్ళ రవి కుమార్, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చెగోండి శ్రీనివాస్, తంబాళ్ళ కృష్ణార్జున్, ఒగ్గె రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లు వెంటనే లబ్ధిదారుల ఎకౌంట్లో వేయాలి : గడ్డం స్వామి డిమాండ్



**భద్రాచలం, జూన్ 26, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు లబ్ధిదారులకు వెంటనే వారి వారి ఎకౌంటు లో వేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎనిమిదవ వార్డు మనుభూతుల చెరువు కాలనీలో రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా వృద్ధాప్య వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళ పింఛన్లు లబ్ధిదారులకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఏప్రిల్, మే రెండు నెలల పింఛన్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తక్షణమే ఆసరా పింఛన్లు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల లో భాగంగా ఆసరా పింఛన్లను 4000/- రూపాయలకు పెంచి అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు జీ . లక్ష్మణ్, పార్టీ సభ్యులు చిట్టెమ్మ ,సక్కుబాయి, బాయమ్మ, సీనమ్మ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**మణుగూరు, జూన్ 26, ప్రజాజ్యోతి**

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల మాతృమూర్తి రాములమ్మ ఈనెల 17న మృతి చెందిన విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని పాయం నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఆయన తల్లి రాములమ్మ మృతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో తప్పుడు పద్దులు వేసిన అధికారులను శిక్షించాలి

## డీఆర్డీవోకి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత



**చర్ల, జూన్ 26, ప్రజాజ్యోతి:**

చర్ల మండలంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యల పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న సిపిఐఎంఎల్ ప్రజాపంద పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని పనిచేసే ప్రదేశంలో కనీస వస్తువులు కల్పించడం లేదని ప్రమాదాలు జరిగితే వైద్య సౌకర్యం ఉండటం లేదని మాస్టర్ కాగితం లో ఇయాల హాజరు తెల్ల కాగితంలో వేస్తున్నారని ఆరోపించారు. బొంపల్లి గ్రామంలో ఉపాధి పనుల్లో తప్పుడు పద్దులు చేసిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని పనికి రాని వారి అకౌంట్లో పడ్డ డబ్బులను పనికి వచ్చి కష్టపడిన ఉపాధి కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు ఇంకెప్పుడు ఇలాంటి ఘటనలు కొనరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలనీ కనీస వేతనం 600 రూపాయలు పెంచాలనీ 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి పదివేల రూపాయల పెన్షన్ ఇయ్యాలనీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి కేంద్రం ఐదు లక్షలు రాష్ట్ర 5 లక్షల రూపాయలు ఇవ్వాలనీ వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలనీ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన విధంగా 12 వేల రూపాయల జీవన భృతి వెంటనే ఇవ్వాలనీ వ్యవసాయ కూలీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతులకు ఇచ్చే విధంగా జీవిత బీమా వర్తింప చేయాలనీ ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు అనంతరం జిల్లా డిఆర్డిఓ అధికారికి ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది కచ్చితంగా ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తప్పుడుపద్దులు వేసిన వారిని శిక్షిస్తామని కష్టపడ్డ కార్మికులకు తగ్గ ఫలితం వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు అంతటితో ధర్నా కార్యక్రమాన్ని ఉపాధి కార్మికులు వివరించారు ఈ కార్యక్రమంలో పుప్పాల వెంకట్ పున్నారావు నాగమణి రాజేశ్వరి కృష్ణారావు బాబురావు శ్రీనివాసరావు సుధాకర్ రమేష్ సీతారత్నం అనసూర్య మంగ వేణి పాల్గొన్నారు.